Good Agricultural Practice Livestock GAP - I

# పశుగ్రాసాల తో సమగ్ర పోషణ విధానాలు



సంకలనం: జి.నిర్మల, డి.బి.వి.రమణ, డి.సుధీర్, బి.ఎం.కె.రెడ్డి

కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ, హైదరాబాద్

సంతోష్ నగర్, సైదాబాద్, హైదరాబాద్ - 500 059

మన రాష్ట్రంలో పశుసంపదకు కావలసిన పచ్చిమేత కొరత అధికంగావుంది. కేవలం ఎండుగడ్డిమీద ఆధారపడివున్నప్పుడు పాడిఎప్పుడు లాభాసాటికాదు. పచ్చిమేతతో మేపిన పశువులు ఆరోగ్యంగా వుంటాయి. పాలఉత్పత్తి పెరుగుతుంది. పాడి పరిశ్రమ చేపట్టిన రైతుకు తనకున్న భూమిలో కనీసం పచ్చిమేతలు సాగుచేయాలి. గట్లుమీద మిశ్రమ పంటగా పండ్లతోటలలో సాళ్ల మధ్య పశుగ్రాసం పండించడం చాల అవసరం. పచ్చిమేత కొరత తగ్గించాటానికి ముఖ్యంగా కొన్ని మెళుకువలు పాటించవలసి వుంటుంది.

## 1. పశుగ్రాసాల ఎపిక:

వివిధ రకాల పశుగ్రాసాలు సాగులో వున్నవి. వీటి ఎంపిక మనకువున్న భూమి అవసరం బట్టి వుంటుంది. పశుగ్రాసాలను మూడు ముఖ్యమైన రకాలుగా విభజించవచ్చు.

a) గడ్డి రకము - నెపియర్, పారాగడ్డి, గినిగడ్డి
b) ధాన్యపు రకము - మేతజొన్న, మొక్కజొన్న, స్వీట్‌సుడావ్
c) కాయజాతి రకము - అలసంద, లూసర్న్, స్టైలో, జనుము, పిల్లిపెసర

## 2. పశుగ్రాసాలను మిశ్రమ పంటలుగా సాగు చేసుకోవచ్చు.

అలసంద, పిల్లిపెసర వంటి పశుగ్రాసాలు జొన్న, వేరుశెనగ పంటలతో సాగు చేసుకోవచ్చును. ఈ విధముగా మిశ్రమ పంటలుగా పశుగ్రాసాన్ని పెంచుకున్నట్లయితే పశుగ్రాసానికి ప్రత్యేకంగా భూమిని కేటాయించనవసరంలేదు. మిశ్రమ పంటలసాగు వల్ల పశుగ్రాసము గుబురుగా పెరిగి అధిక దిగుబడినిచ్చును. ప్రత్యేకంగా ఎరువులు వాడనవసరం లేదు, తక్కువ ఖర్చుతో పశుగ్రాసము దిగుబడి ముఖ్య పంటలతో పాటుపొందవచ్చు. ప్రత్యేకంగా నీటితడి పెట్టనవసరం లేదు మరియు కాయజాతి మరియు ధాన్యపు జాతి పశుగ్రాసము సరియైన మోతాదులో లభించును.



## 3.పశుగ్రాసాల నిల్వవుంచే పద్ధతులు:

పశుగ్రాసం పుష్కలంగా లభించే రోజులలో వృధాచేయకుండా నిలువచేసుకొని కొరత సమయాల్లో ఉపయోగించుకొనవచ్చును. పశుగ్రాసాన్ని నిలువ చేయడంలో రెండు పద్ధతులు కలవు.

### a) పశుగ్రాసాన్ని ఎండుమేతగా తయారు చేయడం

పలచని కాండం కలిగిన కాయజాతి పశుగ్రాసాలు మిక్కిలి అనువైనవి. పశుగ్రాసము బూజు పట్టకుండ, చెడిపోకుండా పోషక పదార్థాలు ఎక్కువ నష్టపోకుండ నిలువ చేసుకొని పశుగ్రాసంలో తేమశాతం 15% శాతం వరకు తగ్గించాలి.

నాణ్యమైన ఎండుమేతలో ఆకులు ఎక్కువగా ఉండి ఆకుపచ్చని రంగుతో మృదువుగా పశువులకు నోరూరించే, వాసన కలిగి వుంటాయి. నాణ్యమైన ఎండుమేతలో కెరోటిన్ శాతం చాలావరకు నష్టపోకుండా ఉంటుంది. పూత దశలో పశుగ్రాసాలలో పోషక పదార్థాలు అధిక మోతాదులో వుంటాయి. ఈ తరుణంలో పైరుని కోస్తే దిగుబడి ఎక్కువగా వుండడంతో పాటు పోషక విలువలు సమతుల్యంగా వుంటాయి.

### b) పచ్చిమేతను పాతర వేసుకోవడం: (సైలేజీ)

సైలేజి కొరకు వాడదగిన పశుగ్రసాలు హైబ్రిడ్ నేపియర్, మొక్కజొన్న, జొన్న మొదలైనవి. మాగుడు గడ్డిని పాడి పశుబులకు రోజుకు 20 కిలోల చొప్పున ఇవ్వవచ్చును. గుండ్రటి ఆకారంలోని గుంటని గాని చతురస్ర ఆకారంలో గాని త్రవ్వుకోవచ్చు. ఇది వర్షపునీటి పారుదల క్రింద వుండకుండా చూసుకోవాలి. పూతకొచ్చె దశ వరకు పెరగనిచ్చి కొయ్యాలి. తక్కువ తేమ శాతం వుండేలా చూసుకొని చిన్న చిన్న ముక్కలగా కత్తిరించవలెను. మేతను పొరలు-పొరలుగా పేర్చుతు పొరల మధ్యగాలి లేకుమడా బాగా తొక్కాలి, దానిపై భాగమలో పాలిథిన్ షీట్ కప్పాలి. ఇలా నిల్వవుంచిన గడ్డి 2-3 సంవత్సరాల వరకు చెడిపోకుండా నిల్వచేసుకోవచ్చు. సైలేజిగుంత తెరచిన తరువాత నెలరోజలలో వాడుకోవాలి. పాలు పితముందు నాలుగు గంటలలోపున పశువుకు సైలేజి గడ్డి తినిపించాలి.

## 4.పశుగ్రాసాలను ముక్కలుగా కత్తిరించుకోవడం:

జొన్న, సజ్జ, హైబ్రిడ్ నేపియర్ వంటి పశుగ్రాసాలను చాల మంది రైతులు కత్తిరించి మేపుకోరు. దీని వలన పశువులు కేవలం ఆకులు, మెత్తని భాగాలు మాత్రమే మేసి కాండపు భాగాన్ని వదలి వేస్తాయి. తద్వారా దాదాపు 40 శాతం పశుగ్రాసం కాండము రూపంలో వృదా అవుతుంది. పోషకాలు వృదాకాకుండా అంగుళం పొడువు ముక్కలుగా నరికి మేపుకోవాలి. కత్తితోగాని, చొప్పనరికే యంత్రంతోగాని కత్తిరించుకోవాలి.

## 5.వరిగడ్డిని పోషకవంతముగా చేయు విధానము:

ఒక రోజుకు ఒక పశువుకి యూరియతో మాగవేసిన గడ్డి 6 కేజిలు కావలసి వస్తుంది. ఒక పశువుకు 7-8 రోజులకు 50 కేజీలు కావాలి. ఈ విధంగా పశువుకు కావలిసిన మేత ప్రకారము యూరియా మోతాదును నిర్ణయించుకోవాలి. ఒక బక్కెట్ నీళ్లలో ఒక కిలో యూరియా కలిపిన ద్రావణాన్ని ఒక మోపు గడ్డిపై చల్లి వరుసగా వామిగా వేయాలి. గాలి చొరకుండా గడ్డివామును అదిమి వరి తాడుతో బిగించాలి. ఇలా వామి వేసిన గడ్డి 10-15 రోజుల తరువాత పశువులకు మేపవచ్చు.

**లాభాలు:-** యూరియా నీటితో ఊరవేసిన గడ్డిలో 5% వరకు మాంసకృతులు పెరుగును. 2. ఊరవేసిన గడ్డిలో 45-55% వరకు తేమ పెరుగుట వలన పశువులు బాగా తింటాయి. 3. ఊరవేసిన గడ్డి మెత్తగా రుచికరముగా ఉండటవలన ఎక్కువగా తిని బాగా జీర్ణం చేసుకుని పశువులు సద్వినియోగం చేసుకోగలవు.

## 6. పంట వ్యర్థాలతో మేపు వనరులను సమకూర్చడం:

మొక్కజొన్న కంకులు, పొద్దుతిరుగుడు మొక్కలు, మిగిలిన ప్రత్తి మొక్కలు, చింతగింజలు వేరుశనగకాయల పొట్టును, చెరకు కాండముల నుండి తీసిన ఆకులు, వరిపొట్టు, కోళ్ల రెట్ట మరియు పశువుల పెండతో పశువులను మేపవచ్చు.

కరువు సమయంలో తమకు అందుబాటులో వున్న ధాన్యము, తవుడు వంటి పదార్థాలతో పాటు వ్యవసాయ ఉప ఉత్పత్తులను పశువుల మేపునకు ఉపయోగించుకొని చౌకగా దాణా తయారు చేసుకోవచ్చు.

## 7. పశుగ్రాసాల చెట్లను విస్తారంగా పెంచుకోవాలి

తరచుగా కరువుకు గురయ్యే ప్రాంతాల రైతుల పశుగ్రాసాల చెట్లను విస్తృతంగా పెంచుకోవాలి. తమ వద్ద ప్రతి సెంటు భూమి వ్యర్థం కాకుండా వర్షాకాలారంబంలో సెస్‌బేనియా, అవిశ, సుబాబుల్ దిరిసెనవంటి చెట్లను పెంచుకోవాలి. వీటి కొమ్మలు విరచి కరువు సమయంలో పశువులకు మేపాకోవచ్చును. ఈ చెట్ల ఆకులలో 10-20 శాతము మాంసకృతులు మరియు 50 శాతము వరకు పిండి పదార్థాలు వుంటాయి.

(ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ప్రచురణ ఆధారంగా)

### పశుపోషణ - ముఖ్య సూచనలు:

- వరిగడ్డిని యూరియా నీళ్లు చిలకరించి ఊరవేసుకొని మేతగా తయారు చేసుకోవాలి.
- వరి మాగుణిలో జనుము పశుగ్రాసము పంటగా విత్తుకోవాలి జనము కొని వరిగడ్డితో కలిపి వాము వేసుకోవాలి. వరిగడ్డి జనము కలిపిన పశుగ్రాసము మేపుకోవాలి.
- పచ్చిమేత కొరత సమయంలో పాడి పశువులకు, జీవాలకు ప్రతి రోజు దాణా, లవణమిశ్రమము అదనంగా మేపాలి.
- నీటి వసతి గల భూములలో, వేసవిలో కోతకు వచ్చే జొన్నజాతి పశుగ్రాసాలు విత్తుకోవాలి.
- వర్షాధారంగా పండించే ధాన్యపు జాతి పశుగ్రాసాలు మేతజొన్న పప్పుజాతి పశుగ్రాసాలు అలసంద స్టైలో వంటివి జూన్ నెలలో విత్తుకోవాలి.
- పచ్చి మేత వృధాకాకుండా ముక్కలుగా నరికి మేపుకోవాలి. మేత వృధాకాకుండా జాగ్రత్త పడాలి.
- పచ్చి గడ్డి మాగుడు గడ్డిగా తయారు చేసుకోవాలి.

***